Orientation on Indian Manuscript Organised by Sphoorthi Theatre for Educational Puppetry, Art & craft held at Bharatiya Vidya Bhavan's Public School , Jubilee Hills, Hyderabad. On Nov 9, 2011 for class VI. Around 300 students from Class VI (10 section) participated in this workshop.

Key Speakers Professor Jayadhir Thirumal Rao Scholar, Writer, Poet, Folkorist and Manuscripts Collector of Telugu University, Hyderabad and Padmini Rangarajan- Educational Puppeteer, Scholar and Researcher of Folklore.

The Orientation was on Manuscripts, its importance, conservation and preservation, Different Kinds of manuscripts - Palm leaf, copper plates, old clothes, Pats and Pat Chitra, Paper scrolls, and stylus, gantas and other inscriptions. Both restored, laminated and unrestored palm leaf manuscripts, paper Scrolls were displayed. Ghantams of 17th century and Gahantams of tribal of 14th century used for writing manuscriptswere displayed, Buddha carved on palm leaf, miniature paintings on palm leaf from orissa, copper palte inscription in Modi script of 18th century, Bronze idol of Kakipadaga, Depiction of Viswakarma and Shiva -15th century, Grama Devata Deity of Rajamundry 19th century, Copper palte on Oggu Katha 17th century, Sammakka Deity on Bronze sheet 18th century, Copper plate of Panasalu (Khammam)- 15th century, Bhagavath Geeta in Sanskrit language in Telugu script on palm leaf, Revenue details on longest palm leaf from Chittor 17th century, Tantri palm leaf manuscript, Adi kavyam Andhra Mahabharatham by Poet Nannyya on Palm leaf manuscript 16th century, and Pat painting in Nakashi work depicting story of Kattamraju were dispalyed as part of exhibition.



## సంస్కృతి పట్ల అవగాహన అవసరం

- సంప్రదాయాలతో మేళవించిన చరిత్రను బోధించాలి
- ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు

హైదరాబాద్, నవంబర్ 9 (టీ న్యూస్): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను మేళవించిన చరిత్రను విద్యార్థులకు విశదీకరించాలని ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు సూచించారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్‌లో స్ఫూర్తి థియేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పురాతన రచనలు, కళలు ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు పురాతన కవులు, వాగ్గేయకారుల రచనలపై విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తెలంగాణలో ప్రఖ్యాతిగాంచిన సమ్మక్క సారలమ్మ వెండి ముద్రికలు, నటరాజ, శివతాండవం వంటి ముద్రికలతోపాటు పురాతన కాలంలో లిఖించినటువంటి తాళపత్రాలలో మేళితమైనటువంటి చరిత్రను మరువరాదని సూచించారు. నేడు విద్యార్థులు సెల్‌ఫోన్, పెన్‌డ్రైవ్, కంప్యూటర్‌లకే పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాభవన్ విద్యార్థులు కార్యక్రమ ప్రారంభంలో ఆంజనేయ దండకం, హనుమాన్ చాలీసాలను సామూహికంగా ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రదర్శనలో సమ్మక్క, సారలమ్మల ముద్రికలతోపాటు 17వ శతాబ్దపు తాళపత్రాలు, ఆంధ్ర మహాభారతం, భగవద్గీత, మహాభారతం గురించి తాళపత్రాలు పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో స్ఫూర్తి థియేటర్ కార్యదర్శి పద్మిని రంగరాజు, అధ్యాపకులు విజయశ్రీ, శ్రీదేవి, రమణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

NAMASTE TELANGANA
NOV 10, 2011

SAKSHI →

గురువారం | నవంబర్ | 10 | 2011
8 సాక్షి 24|7
హైదరాబాద్

## భలే విచిత్రం..తాళపత్రం

బంజారాహిల్స్, న్యూస్‌లైన్: శతాబ్దాల కాలంనాటి కాగితపు రాతప్రతులు, తాళపత్ర గ్రంథాలు, రాతకలిగిన పటాల ప్రదర్శన జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ పబ్లిక్‌స్కూల్‌లో బుధవారం జరిగింది. ఆదికవి నన్నయ్య రాసిన 'ఆంధ్రమహాభారతాన్ని' కాగితపు లిపి ద్వారా చూపించారు. 17వ శతాబ్దం రెవిన్యూ వివరాలు కూడా ఇక్కడ ఉంచారు. విద్యార్థులకు పురాతన లిపిని తెలిపేందుకు, కాలగర్భంలో కలిసిపోతున్న నాటి ప్రతులపై అవగాహన పెంచేందుకు ఓరియంటేషన్ ఆన్ ఇండియన్ మ్యాన్యూస్క్రిప్ట్ పేరుతో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసినట్లు స్ఫూర్తి థియేటర్ నిర్వాహకురాలు పద్మిని తెలిపారు. ఈ రాతప్రతులను ఎలా సంరక్షించుకోవాలి భవిష్యత్తు తరాలకు ఎలా భద్రపరిచి అందజేయాలనే తదితర అంశాలపై రాతప్రతుల పరిశోధనాలయం పూర్వ సంచాలకులు జయధీర్ తిరుమలరావు వివరించారు. ఈ ప్రదర్శన తమలో ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించిందని విద్యార్థులు తెలిపారు. పురాతన రాతప్రతులు మనదగ్గరే ఎక్కువగా ఉన్నట్లు తెలుసుకున్నామని ఆరో తరగతి విద్యార్థిని దివిజ చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ సి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.






జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో తాళపత్ర గ్రంథాల ప్రదర్శన

ANDHRA PRABHA ↓

ఆంధ్రప్రభ

## రాత ప్రతులపై అవగాహన అవసరం

హైదరాబాద్, నవంబర్ 9 (సిటీ కల్చర్ ప్రతినిధి) : రాత ప్రతులు సంస్కృతి సంప ...

NEWS COVERAGE OF EXHIBITION & ORIENTATION OF MANUSCRIPT AT BHARATIYA VIDYA BHAVAN PUBLIC SCHOOL, JUBILEE HILLS HYDERABAD BY SPHOORTHI THEATRE